క్లుప్తంగా

ఓటేసిన 1837మంది ఉద్యోగులు

జగ్గయ్యపేట: సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. చివరిరోజు గురువారం 68మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉద్యోగుల కోసం ఈనెల ఐదేతేదీ నుంచి ఉద్యోగుల కోసం పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 2270 ఉండగా, ఓటింగ్ ప్రక్రియ ముగిసే సమయానికి మొత్తం 1837మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు తెలిపారు.

ముగిసిన హోం ఓటింగ్..

నియోజకవర్గ వ్యాప్తంగా రెండురోజులుగా నిర్వహిస్తున్న హోం ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. రెండోరోజు ఇద్దరు మాత్రమే తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మొత్తం 150మంది వృద్ధులు, దివ్యాంగులు ఉండగా 146 మంది మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు.

గరికపాడు చెక్‌పోస్ట్ పరిశీలన



జగ్గయ్యపేట: ఏపీ, తెలంగాణ సరిహద్దులోని గరికపాడు చెక్‌పోస్ట్‌ను విజయవాడ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు జస్టిన్ గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండురోజుల్లో ఎన్నికల ప్రచారాలు ముగుస్తున్న నేపథ్యంలో నగదు, మద్యం అక్రమ రవాణా అయ్యే అవకాశం ఉందన్నారు. చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలంటూ వారికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట జగ్గయ్యపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు, ఏఆర్వో శేషగిరిరావు ఉన్నారు.

చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్టం..

పెద్దాపురం(వీరులపాడు):అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి ఏసీపీ శ్రావణి తెలిపారు. మండలంలోని పెద్దాపురం గ్రామ సమీపంలోని అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రతి ఒక్క చెక్‌పోస్టు వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే రాష్ట్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మణుడు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 20 కుటుంబాలు



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట మండలం అగ్రహారం గ్రామానికి చెందిన జాలా కొండ, జెట్టి ఆనంద్, దగ్గుపాటి వంశీ కుటుంబాలు టీడీపీని వీడి గురువారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సమక్షంలో వైఎస్సార్ సీపీలోకి చేరాయి. ఉదయభాను వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి గ్రామానికి చెందిన 17 కుటుంబాలవారు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరికి వైఎస్సార్ సీపీ యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీలో చేరినవారిలో ఆనంగి గంటయ్య, తిరుమలగిరి ముసలయ్య, ఉప్పె మహేష్, సాంబయ్య, ఉప్పె గోపి, ఉప్పె నరేష్, సీతయ్య, ఉప్పె యేసు, ఉప్పె సాంబయ్య, పసుమర్తి గోపి, పసుమర్తి రాములు, పసుమర్తి సురేష్, పసుమర్తి యోహాను, పసుమర్తి మోహనరావు,షేక్ బాష, షేక్ లాలు, పాలెల్లి నరేంద్ర బాలనాయక్ ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



చందాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: ఈ ఐదేళ్లలో నందిగామ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని గమనించి.. ఈ ఎన్నికల్లో మరోసారి అందరూ అండగా తనను గెలిపించాలని నందిగామ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్ మోహనరావు కోరారు. మండలంలోని అంబారుపేట, ఐతవరం, కేతవీరునిపాడు, కంచల, చందాపురం, పాతబెల్లంకొండవారిపాలెం, కొత్తబెల్లంకొండ వారిపాలెం గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ఓటర్లంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి నందిగామ ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన డాక్టర్ జగన్‌మోహనరావుకు ప్రజలు ఘన స్వాగతం పలికి బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా డాక్టర్ జగన్‌మోహనరావు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే ప్రజలకు సంక్షేమ పథకాలు సజావుగా అందుతాయన్నారు. చంద్రబాబు పాలనలో గ్రామీణ ప్రాంతాలు పూర్తి నిరాదరణకు గురికాగా, సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో గ్రామాల్లో అన్ని రకాల మౌలికవసతులు కల్పించినట్లు వివరించారు.

గ్రామీణ ప్రాంతాలు దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని గ్రహించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ దిశగా అడుగులు వేశారని గుర్తుచేశారు. గడిచిన 30ఏళ్లుగా సాధించలేని అభివృద్ధిని తమ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో సాధించగలిగామని కొనియాడారు. సచివాలయ భవనాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ తదితర ప్రభుత్వ భవనాలతో గ్రామాలు నూతనశోభను సంతరించుకున్నాయన్నారు. నందిగామ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గత పాలకుల హయాంలోని నందిగామను, ప్రస్తుత నందిగామను బేరీజు వేసుకుని అభివృద్ధి చేశామని భావిస్తేనే మరోమారు అవకాశం కల్పించి అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోవెలమూడి వెంకటనారాయణ, మండల కన్వీనర్ మంచాల చంద్రశేఖర్, సర్పంచ్‌లు చలమల కవిత, ఐలపోగు రమ, నాయుడు ఉదయలక్ష్మీ, నెలకుదిటి శిరీష, ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య, నాయకులు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నెలకుదిటి శివనాగేశ్వరరావు, జాలాది నిర్మల, చిరుమామిళ్ల కిరణ్, షేక్ కరిముల్లా, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



జగన్‌మోహనరావుకు హారతిచ్చి దీవిస్తున్న మహిళలు

సీఎం జగన్ ఏమిచేసినా ప్రజల కోసమే

ఎంపీ కేశినేని నాని



గోళ్లమూడిలో మాట్లాడుతున్న కేశినేని

నందిగామ: ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై చంద్రబాబు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, వాస్తవానికి ఆచట్టంతో రైతులకు ఎన్నో ప్రయోజనాలున్నాయని విజయవాడ ఎంపీ, వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. నందిగామ మండలం జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని గోళ్ళమూడి, మాగల్లు, రుద్రవరం ఎస్సీ కాలనీల్లో ఎమ్మెల్యే సామినేని ఉదయభానుతో కలిసి గురువారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ సీఎం జగన్ ఏమిచేసినా అది ప్రజల ప్రయోజనాల కోసమేనన్నారు. మనరాష్ట్రంలో ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తుంటే, టీడీపీ నాయకులు వైఎస్సార్ సీపీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు పేదలు, పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికలుగా అభివర్ణించారు.

ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే ..

రాష్ట్రంలో ప్రజలంతా వైఎస్సార్ సీపీ వైపే ఉన్నారని ఆపార్టీ జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను అన్నారు. రాష్ట్రంలో కులాలు, మతాలు, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. పేదలంతా ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ఎంతోమందిని అభివృద్ధి బాటలో నడిపించాయని వివరించారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో సైతం ఆయా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన ఎన్నో కుటుంబాల వారు ఆర్థికంగా స్థిరపడ్డారని గుర్తుచేశారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కేశినేని నానిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో కేడీసీసీబీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, గాదెల వెంకటేశ్వరరావు, కొల్లూరు ఉమా, దేవినేని రామారావు, నాగేశ్వరరావు, కొమ్మినేని శోభారాణి, నాయకులు పాల్గొన్నారు.



మాగల్లులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

కన్నుల పండువగా శ్రీనివాస కల్యాణం

నందిగామ: స్థానిక నెహ్రూనగర్‌లో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం స్వామివారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కల్యాణం జరిపించారు. భక్తులకు అన్నదానం చేశారు



ఉదయభాను గెలుపు కోరుతూ ప్రచారం



వేదాద్రిలో ప్రచారం చేస్తున్న సామినేని వెంకటకృష్ణ ప్రసాద్



ముండ్లపాడులో ప్రచారం చేస్తున్న మాజీఎంపీపీ గూడపాటి, వాసు తదితరులు

జగ్గయ్యపేట: ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని నానిలను గెలిపించాలని కోరుతూ మండలంలో ఆయా గ్రామాల్లో ఆపార్టీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేదాద్రిలో కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ ఇంటింటికీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈఐదేళ్లలో ఎమ్మెల్యే ఉదయభాను చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో సర్పంచి గుడారి పేరయ్య, గ్రామపార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిదంగా గండ్రాయిలో సర్పంచి కొత్తపల్లి లూర్దుమేరి, కె.అగ్రహారంలో ఆవుల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీని గెలిపించాలని ప్రజలను కోరారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

ముండ్లపాడు(పెనుగంచిప్రోలు): వైఎస్సార్ సీపీ విజయవాడ ఎంపీ అభ్యర్థి ఎంపీ కేశినేని నాని, జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థి సామినేని ఉదయభాను విజయాన్ని కాంక్షిస్తూ ముండ్లపాడులో ఆపార్టీ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, సొసైటీ అధ్యక్షులు గూడపాటి రవికుమార్, గ్రామ నాయకులు చెన్నకేశవులు, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌మోహనరావుకు మద్దతుగా ప్రచారం

కంచికచర్ల : గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అందరూ ఓట్లేసి మరోసారి గెలిపించాలని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ సతీమణి శశికళ కోరారు. కంచికచర్ల అంబేద్కర్ నగర్, వసంతకాలనీల్లో గురువారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నందిగామ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శ్రీనివాస్(నాని)లను గెలిపించాలంటూ ఇంటింటికీ తిరిగి ఓటర్లను అభ్యర్థించారు. ఆమె ప్రచారానికి మహిళల నుంచి విశేష స్పందన లభించింది. పెద్దసంఖ్యలో మహిళలు ఆమెతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. శశికళ ముందుగా అంబేద్కర్‌నగర్‌లో రాజ్యాంగనిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శశికళ మాట్లాడుతూ పేదలు, పెత్తందారులకు మధ్య జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి పెత్తందారులకు గట్టిగా బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి కులమతాలు, పార్టీలకతీతంగా అర్హతే ప్రమాణికంగా అందరికీ సంక్షేమ పథకాలను అందించారని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలతో లబ్ధిపొందిన వారంతా వైఎస్సార్ సీపీకి అండగా ఉండాలని కోరారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, ఎంపీగా కేశినేని నానిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ వేమా సురేష్ బాబు, సర్పంచి వేల్పుల సునీత, ఎంపీటీసీ సభ్యులు మాడుగుల మధుబాబు, వేమా రోజారమణి, నాయకులు అమర్లపూడి యోహాన్, వేల్పుల శ్రీనివాసరావు, మేకల బాబు, దేవరకొండ గురవయ్య, బర్రె శంకరరావు, చట్టు రవీంద్ర, తంగిరాల సృజినీ కుమార్, చట్టి పద్మావతి, క్రీస్తురాజు, అమర్లపూడి వెంకటేశ్వరరావు, అమర్లపూడి సురేష్, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



మహిళలతో కలసి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్ సతీమణి శశికళ

ఆర్యవైశ్యులకు అండగా వైఎస్సార్ సీపీ

ఎమ్మెల్సీ అరుణకుమార్



కంచికచర్ల : నందిగామ నియోజకవర్గంలోని ఆర్యవైశ్యులకు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ అండగా ఉందని వారి వ్యాపారాభివృద్ధి ఎంతగానో తోడ్పడ్డామని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ అన్నారు. కంచికచర్ల వాసవి కల్యాణ మండపంలో గురువారం ఆర్యవైశ్యుల సమావేశంజరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ నందిగామ నియోజకవర్గంలో ఆర్యవైశ్యులు వారి వ్యాపారాలు సజావుగా చేసుకునేందుకు పూర్తి సహకారాన్ని అందించిన వైనాన్ని గుర్తుచేశారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు దృష్టికి ఆర్యవైశ్యులు తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించినట్లు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. ఆర్యవైశ్యులంతా మరోసారి నందిగామ ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లకు అండగా నిలిచి వారిని గెలిపించాలని కోరారు. అనంతరం సంఘ నాయకులు ఎమ్మెల్సీ అరుణకుమార్‌ను ఘనంగా సత్కరించారు. సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు కాలవ పెదబాబు, ఆర్యవైశ్య సంఘ నాయకులు దివ్వెల ప్రసాద్, దొడ్డా జయనరసింహారావు, జల్లా హనుమంతకుమార్, గోపు శ్రావణ్‌కుమార్, నల్లబల్ల మురళీ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



నందిగామ: సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న ఉద్యోగులు తమ ఓటుహక్కు వినియోగించుకునేందుకు పట్టణంలోని కెవిఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ గురువారంతో ముగిసింది. చివరిరోజు గురువారం 21మంది ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునేందుకు మొత్తం 1849మంది ఉద్యోగులు దరఖాస్తులు చేసుకోగా వారిలో మొత్తం 1781మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.రవీంద్రరావు తెలిపారు.

పేటలో 16 పోలింగ్ కేంద్రాలు మార్పు

జగ్గయ్యపేట: ఈనెల 13న జరిగనున్న ఎన్నికలకు సంబంధించి జగ్గయ్యపేట నియోజకవర్గవ్యాప్తంగా 16 పోలింగ్‌కేంద్రాలను మార్పు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీఅమ్మాణి జూనియర్ కళాశాలలో 33, 34నంబరు పోలింగ్‌కేంద్రాలను చెరువుబజారులోని బిసి కమ్యూనిటి హాల్, ఆరో సచివాలయం మీసేవ భవనంలోకి మార్చినట్లు చెప్పారు. జెఆర్సీ కళాశాలలోని 50, 51కేంద్రాలను ఉక్కు కళావేదికలోని ఈస్ట్, వెస్ట్ భాగాల్లోకి, 52వ పోలింగ్ కేంద్రాన్ని దుర్గాపురంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంలోకి, జగ్గయ్యపేట మండలం గుండబోయినపాలెంలోని 94వ నంబరు పోలింగ్ కేంద్రాన్ని, బండిపాలెం గ్రామంలోని హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోకి మార్చినట్లు వివరించారు. వత్సవాయి మండలం మంగొల్లులోని ప్రాథమిక పాఠశాలలోని 115, 116నంబరు పోలింగ్ కేంద్రాలను అదేగ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు, వేమవరంలోని ఎంపిపిఎస్ పాఠశాలలోని 127, 128నంబరు పోలింగ్ కేంద్రాలను అదే గ్రామంలోని రైతు భరోసా కేంద్రం, గ్రామపంచాయితీ కార్యాలయం వద్దకు వత్సవాయిలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని 141, 142నంబరు పోలింగ్ కేంద్రాలను గ్రామంలోని ఎంపిపి మెయిన్ పాఠశాల, మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలకు మార్చినట్లు తెలిపారు. వత్సవాయిలోని 144, 145, 147,148వ నంబరు పోలింగ్ కేంద్రాలను, అదేగ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలోని 1, 2రూమ్‌లకు మార్చి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్వో వివరించారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లు ఈమార్పును గమనించి తమ ఓటు హక్కును నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో వినియోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి జి.వెంకటేశ్వర్లు కోరారు.

మంచి ప్రభుత్వానికి అండగా నిలవండి

విప్ ఉదయభాను



పోలంపల్లి ర్యాలీలో పాల్గొన్న ఉదయభాను

ఆళ్లూరుపాడు/పోలంపల్లి(వత్సవాయి): ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్నికి అందరూ అండగా నిలిచి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సహకరించాలని విప్ సామినేని ఉదయభాను పిలుపునిచ్చారు. వత్సవాయి మండలంలోని ఆళ్లూరుపాడు, పోలంపల్లి గ్రామాల్లో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయభాను నిర్వహించిన ర్యాలీకి ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. ఈసందర్భంగా విప్ ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మీకు మంచి జరిగితేనే నాకు ఓట్లు వేయండని అడిగిన ముఖ్యమంత్రిని ఇంతవరకు రాష్ట్రప్రజలు చూడలేదన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల అనుమతులు తప్పకుండా ఉండేవని, కానీ సీఎం జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్న వైనాన్ని అందరూ గమనించాలని కోరారు. కోట్లాది రూపాయల నిధులతో పోలంపల్లి, ఆళ్లూరుపాడు గ్రామాలను అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి జగ్గయ్యపేట ఎమ్మెల్యేగా తనను, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి, వైద్యవిభాగం సభ్యురాలు పర్వీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, సర్పంచులు యలమర్తి నరేంద్ర. మాడుగుల లాజర్, వైస్ ఎంపీపీ కాటేపల్లి రామలక్ష్మి సొసైటీ అధ్యక్షులు కాటేపల్లి రవి, ఎంపీటీసీ పణితి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

టీడీపీ కుట్రలను ప్రజలే తిప్పికొడతారు



మాట్లాడుతున్న పెంటి శ్రీనివాస్ తదితరులు

జగ్గయ్యపేట అర్బన్: భూహక్కు చట్టంపై టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ ఈ ఎన్నికల్లో ఆపార్టీకి ప్రజలే గట్టిగా బుద్ధిచెప్పనున్నారని మాజీ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజల భూహక్కులను కాపాడేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషిచేస్తూ సమగ్ర భూసర్వే చేపట్టిందన్నారు. ఐదేళ్లుగా ప్రజలకు మంచిచేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించనున్నారని తెలిపారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి లాహోరి బద్దూనాయక్, పద్మశాలీల సంఘం నియోజకవర్గ నాయకుడు యరమాది రామచంద్రరావు, బీసీ నాయకుడు బి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జగన్‌మోహనరావు ప్రచారానికి విశేష స్పందన



కేతవీరునిపాడులో జగన్‌మోహనరావుతో కరచాలనం చేస్తున్న మహిళలు



కంచలలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు



కేతవీరునిపాడులో మహిళల సందడి



ఐతవరంలో దిష్టితీస్తున్న సర్పంచి ఉదయలక్ష్మీ



కంచలలో తీన్‌మార్ వాయిద్యాల సందడి

జగన్‌తోనే కాపులకు న్యాయం



నరసింహారావుపాలెం(వీరులపాడు): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రంలో కాపులకు న్యాయం జరిగిందని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిశెట్టి భాస్కరరావు అన్నారు. మండలంలోని నరసింహారావుపాలెంలో గురువారం ఆయన గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి నందిగామ ఎమ్మెల్యేగా డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, విజయవాడ ఎంపీగా కేశినేని శ్రీనివాస్(నాని)లను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ కూడా అమలుకాలేదన్నారు. హామీలతో ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు అలవాటుగా మారిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలుచేసి నిరుపేదలకు అండగా నిలిచారని కొనియాడారు. ప్రచారంలో సర్పంచి బొమ్మిశెట్టి దుర్గాదేవి, మాజీ సర్పంచ్ హుస్సేన్, నాయకులు శీలం రమణారెడ్డి, పచ్చాల కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.